ప్రజల మాట ప్రగతి బాట

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

## సీఎం కేసీఆర్ ముందుచూపు..

- అన్ని వర్గాల అభ్యున్నతికి అనుకూలంగా ఎన్నికల మ్యానిఫెస్టో
- అట్టడుగువర్గాలకు నిజమైన సంతృప్తి..



ఐడీపీఎల్ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ , శ్రేణులు

కుత్బుల్లాపూర్‌జోన్ బృందం,అక్టోబర్15 : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన మ్యానిఫెస్టోతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పాటు ప్రజాణికం నుంచి సంతోషం ఉప్పొంగింది. పార్టీ శ్రేణులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రధాన చౌరస్తాలోకి వచ్చి టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. గాజులరామారం, జగద్గిరిగుట్ట, ఐడీపీఎల్ చౌరస్తా, షాపూర్‌నగర్ ఉషోదయటవర్స్, జీడిమెట్ల డివిజన్‌తోపాటు కొంపల్లి, సుచిత్ర, కుత్బుల్లాపూర్ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ర్యాలీగా వచ్చి పటాకులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. దీనికితోడు సామాన్య జనం నుంచి తమ సంతోషాలను, అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

### రైతుకు మరింత సాయం..



గతపాలకుల హయాంలో తెలంగాణ రైతులు ఎప్పుడూ నష్టాలు, కష్టాలతోనే వ్యవసాయం చేశారు. సొంత రాష్ట్రం ఏర్పడ్డాక రైతులకు సమస్యలు తొలగడం ప్రారంభమైంది. గతంలో కరెంటు ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి. బోరులో నీరున్నా పంటలు పండించలేకపోయేవారు. తెలంగాణ వచ్చాక వ్యవసాయ భూములకు నీటిని అందంచడంతో దిగుబడి పెరిగింది. భూముల విలువ భారీగా పెరిగింది. సీఎం కేసీఆర్ రైతులకోసం తీసుకొచ్చిన రైతుబంధుతో పెట్టుబడికి సాయం అందింది. ఇప్పుడు మళ్లీ పెంచడం రైతులకు ఇంకా భరోసా పెరుగుతుంది. పంటల కొనుగోలు విధానంతో గిట్టుబాటు ధర దక్కుతోంది.

*– నర్సింహ, రైతు, దుండిగల్*

### రైతుబంధును మరింత పెంచడం సంతోషకరం



తెలంగాణ ఏర్పడ్డాకే సొంతపాలనలో ప్రయోజనాలు అందరికి దక్కుతున్నాయి. ఏవర్గం ప్రజలనూ విడవకుండా సంక్షేమ పథకాలు దశలవారీగా అందేలా చూస్తున్నారు. చిన్న, పెద్ద రైతు తేడాలేకుండా రైతుబంధు అందరికీ ఇస్తున్నారు. ఇప్పటికే అందిస్తున్న రైతుబంధును మరింతగా పెంచడం శుభపరిణామం. రైతులకు అందిస్తున్న బీమా ఇతర పేదలకు అందించడంతోపాటు ప్రభుత్వమే ప్రీమియం కడతామనడం బాగుంది. రేషన్‌లో వచ్చే దొడ్డు బియ్యం చాలామంది తిన లేకపోతున్నారు. ఇక్కడి రైతులు పండించే సన్న బియ్యాన్ని రేషన్ ద్వారా పేదలకు అందించడం మంచి ఆలోచన. వడ్లకు గిట్టుబాటు ధర వచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది. బీమా, పింఛన్ల పెంపు తో వ్యవసాయం చేయలేని వృద్ధ రైతులకు ఆసరాగా మారుతుంది.

*– కృష్ణ, రైతు, దుండిగల్*

### రైతుకు సాయం కేసీఆర్ చలవే..



ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా రైతుల కోసం మంచి పనులు సీఎం కేసీఆర్ చేస్తున్నారు. అసాధ్యమైన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మించారు. తాగునీరు, వ్యసాయ భూములకు నీళ్లు , ఉచిత కరెంట్ ఇవ్వడంతోపాటు పండే పంటకు మంచి ధర వచ్చేలా చూస్తున్నారు. తెలంగాణ వచ్చాక భూముల విలువతోపాటు రైతుకు గౌరవం పెరిగిం ది. అప్పులు, ఆత్మహత్యలు లేకుండా రైతును అన్నిరకాలుగా ఆదుకుంటున్నారు. రైతు బంధు పెంచడంతో వ్యవసాయం పెరుగుతుంది. పంటల్లో దిగుబడి పెరిగి మిగులు సాధించడం ఇంకా పెరుగుతుంది. పింఛన్లు, రాయితీగ్యాస్, ఆరోగ్యశ్రీ, ఇండ్ల స్థలాల్లో కూడా రైతులకు కేటాంపు ఉండటం మంచి విషయం.

*– కోల మల్లేశ్, రైతు, డి.పోచంపల్లి*



నిజాంపేట్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి




సుభాష్‌నగర్ డివిజన్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, చిత్రంలో డా.హుస్సేన్, మేడ్చల్ ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగరావు, తదితరులు

# గులాబీ జెండా ఎగురవేద్దాం..

- కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం...
- సంక్షేమ పథకాలను చాటిచెబుతూ..బీఆర్ఎస్‌కు మద్దతును కూడగడుదాం..
- బూత్‌స్థాయి నుంచి సైనికుల్లా పనిచేద్దాం..
- సన్నాహక సభలో పార్టీ శ్రేణులు..

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, అక్టోబర్ 15 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసేందుకు ఒక్కటిగా ముందుకు వస్తున్నారు.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల పరిధితో పాటు కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బరిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలను సంసిద్ధం చేస్తున్నారు.

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం 22వ డివిజన్‌లో సీనియర్ నాయకులు సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పైడి మాధవితో కలిసి చత్రపతి శివాజీ పార్క్ వద్ద పార్టీ కార్యకర్తల తో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేలా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కాలనీల సంక్షేమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు రాములు నాయక్, సాంబ శివారెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల ప్రతి నిధులు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఆర్ఐ కాలనీ, సాయికృష్ణకాలనీలో ఆదివారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్‌తో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీ తో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంద్రజిత్ రెడ్డి, గంగయ్యల శ్రీనివాస్, పార్టీ శ్రేణులు, ప్రతినిధులు పాల్గొన్నారు.
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు కొలన్ గోపాల్‌రెడ్డి, ఆగం రాజుముదిరాజ్, కొలన్ వీరేందర్‌రెడ్డి, బాలానాయక్, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, నాయకులు చంద్రగిరి సతీష్‌తో పాటు కార్యకర్తలు కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించి ..ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నినదించారు.
- కొంపల్లి మున్సిపాలిటీ పరిధి వార్డు నంబర్ 4లో సాయికృప అపార్ట్‌మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సువర్ణ, కె.ఉషారాణి, ఎ.జయ, జె.సుశీల, జె.లక్ష్మి, వి.మాధవి, ఎ.కృష్ణవేణి, ఎ.శ్రీలక్ష్మి, ఎ.శ్రీదేవి, జి.రాధికాతో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.
- సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో మైత్రేయినగర్, ప్రియాంకనగర్, కూనమహాలక్ష్మినగర్, సిద్ధార్థనగర్, మరాఠీబస్తీలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశాన్ని నిర్వహించి.. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ప్రతి ఒక్కరూ కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, డా.హుస్సేన్, మేడ్చల్ ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, వార్డు సభ్యుడు వెంకటస్వామి, నాయకులు పందిరి యాదగిరి, యూసఫ్‌భాయ్,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.
- జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్పలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు రసీద్, ఎత్తరి మారయ్య, టెంపుల్ చైర్మన్ వేణుమాదవ్, హజ్రత్ అలీ, వెంకటేశ్, మహిళా అధ్యక్షురాలు ఇందిరా గౌడ్, అజమ్ హాజరై ఎమ్మెల్యే వివేకానంద్‌ను గెలిపించుకునేలా కార్యకర్తలను సమాయత్తం చేశారు.



బాచుపల్లిలో కార్యకర్తల సన్నాహక సభలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, కార్పొరేటర్లు

### సీఎం కేసీఆర్‌తోనే దళితులకు న్యాయం..



గత ప్రభుత్వాలు, పాలకుల వైఫల్యాలతో దళితులను పట్టించుకున్న పాపానపోలేదు. సీఎం కేసీఆర్ సార్ అధికారంలోకి వచ్చాక అన్ని పథకాలతో పాటు దళితులకు ప్రత్యేకంగా దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి వారికి ఉపాధిమార్గాలను చూపించేందుకు ముందుకు రావడం చాలా సంతోషకరమైన అంశం. ఎన్నో ఏండ్ల నుండి వెట్టి చాకిరికి గురవుతున్న ఎన్నో దళిత కుటుంబాలు దళితబంధు పథకంతోనైనా మరొకరిపై ఆధారపడి బతకకుండా స్వశక్తితో ఎదిగేందుకు ఉపయోగపడుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా అందించి దళితుల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

*– పుష్పలత, దళిత మహిళ, కుత్బుల్లాపూర్*

### దివ్యాంగుల్లో ఆత్మగౌరవాన్ని నింపారు..



దివ్యాంగులమైన మేము ఎన్నో అవమానాలు..మరెన్నో బాధలు పడుతూ కుటుంబాలకు భారంగా మారుతున్నామని అనుకుంటున్న సందర్భాల్లో సీఎం కేసీఆర్ మాపాలిట దైవంగా మారారు. గత ప్రభుత్వాల హయాంలో దివ్యాంగులకు రూ.70ల నుంచి ప్రస్తుతం 4,016లకు పెంచి రాబోయే రోజుల్లో రూ.6,016 వరకు దశలవారీగా పెంచేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది. ఇప్పుడు గర్వంగా సమాజంలో బతుకుతున్నామంటే దానికి కారణంగా సీఎం కేసీఆరే. మా జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ రావలే..కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలె.

*– శ్రీపాల్, దివ్యాంగుడు, కుత్బుల్లాపూర్*



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేస్తున్న రంగారెడ్డినగర్ డివిజన్, వెంకట్రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



ఆదివారం బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటించడంతో జగద్గిరిగుట్ట లాస్ట్‌బస్టాప్‌లో టపాసులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న పార్టీ నేతలు రుద్రఅశోక్, వెంకటేశ్వరాలయ చైర్మన్ వేణుయాదవ్, సయ్యద్‌రషీద్, మారయ్య ,స్థానిక నేతలు

– జగద్గిరిగుట్ట, అక్టోబర్15

**COURT NOTICE**
**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL M.M. DISTRICT, AT: MEDCHAL**
O.S.No.: 567 of 2021
Between:
Mr.SHAKAPURAM BHUMAIAH ...Plaintiff
AND
Smt. SHENIGARAPU PADMA ...Defendant
To,
Smt. SHENIGARAPU PADMA W/o. LATE S. RAJU, R/o. H.No. 5-27-224, Subash Chandra Bose Nagar, Gajularamaram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Hyderabad-55
Whereas the Plaintiff has filed above O.S.NO.567 OF 2021 for Eviction, Arrears of Rents & Mesne Profits against you and consequently Delivery of Suit Schedule Property, as you are evading to receive the summons in the above case, the Hon'ble Court was please to order for Substitute Service by way of this Publication. Therefore, please take notice that the above O.S.No.567 of 2021 is posted on 08-11-2023 at 10.30am for your appearances before the above Hon'ble Court, in default thereof , the matter will be decided EXPARTE.
**BY ORDER OF THE HON'BLE PRL. JUNIOR CIVIL.M.M.DIST**
Sd/- **M/s. M.Srinivas Rao, Advocate**
H.No. 5-5-5, Markendaya Nagar, G.R.Road, Jeedimetla, Hyderabad-55.
Cell: **9705741272**